నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
గుంటూరు, పల్నాడు
శనివారం 21 అక్టోబరు 2023 8 పేజీలు

## సరస్వతీదేవి అలంకారంలో..



చుట్టుగుంటలోని పోలేరమ్మ తల్లి దేవస్థానంలో సరస్వతీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు...



# ప్రజల భవిష్యత్తే ముఖ్యం..!

- జనసేన, తెదేపా ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలి
- సీఎం స్థానం పట్ల ఏ రోజు విముఖత చూపలేదు
- జనసేన పార్టీకి కార్యకర్తల కళ్ళు, చెవులు కూడా క్రియాశీలక సభ్యులే

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** సీఎం పదవి కంటే ప్రజల భవిష్యత్తే ముఖ్యమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా పోయేలా.. జనసేన, తెదేపా ప్రభుత్వం వచ్చేలా ముందుకెళ్దామని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నేతల సమావేశంలో

మిగతా 2లో



పేదల చెంతకే వైద్యం ..3లో



ఇసుక రీచ్ లపై మైనింగ్ అధికారులు తనిఖీ చేయాలి ..3లో



జనసేన బలోపేతంపై బొర్రా వ్యూహం ..4లో

## రైతులందరికీ బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వాలి

- బ్యాంకర్లను ఆదేశించిన జేసి
- బ్యాంకర్లతో వ్యవసాయ శాఖ సమన్వయంతో ముందుకు సాగాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** జిల్లాలో పంటలు సాగు చేస్తున్న కౌలు రైతులందరికీ బ్యాంకుల ద్వారా పంట రుణాలు మంజూరు అయ్యేలా బ్యాంకర్లును సమన్వయం చేసుకుంటూ వ్యవసాయశాఖ అధికారులు చర్యలు

మిగతా 2లో



## ఘనంగా అమ్మవారికి పూజలు

**చినపలకలూరు(గ్రామీణ గుంటూరు), మేజర్ న్యూస్:** గుంటూరు మండలం చిన్న పలకలూరు శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్నవరాత్రులు ఇంద్ర బ్రదర్స్, జడ్పిటిసి సుబ్బారావు ఆధ్వర్యంలో వేడుకగా జరుగుతున్నాయి. ప్రతిరోజు అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు, ప్రత్యేక అలంకారాలు

మిగతా 2లో






## నగరంలో వేగంగా అభివృద్ధి పనులు

**నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు వెల్లడి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు నగరంలో అభివృద్ధి పనులు వేగవంతం గా జరుగుతున్నాయని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 12 వ డివిజన్ లోని

మిగతా 2లో



# శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీసరస్వతిదేవి అలంకారం

- పోటెత్తిన భక్తులు
- చిన్నారులతో కిక్కిరిసిన ఆలయం
- సామూహిక దంపత పూజలు



**గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్:** స్థానిక ఆర్.అగ్రహారంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో 102వ దసరా నవరాత్రి ఉత్సవాలు శోభాయమానంగా జరుగుతున్నాయి.నవరాత్రుల్లో 6రోజు శుక్రవారం అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంతో భక్తులకు కన్నుల పండువగా దర్శనమిచ్చారు.మూలా నక్షత్రం అమ్మవారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయంలో విద్యార్థులు భక్తి శ్రద్ధతో సరస్వతీ పూజలు చేశారు.పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు కుంకుమ పూజలు,ప్రత్యేక సరస్వతిదేవి పూజలు నిర్వహించారు.అధిక సంఖ్యలో విచ్చేసిన చిన్నారులకు పూజించిన పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఉత్సవ పాద సేవకులు టిఎల్వి వీరాంజనేయులు, నెరెళ్ల వెంకట హరి ప్రసాద్ రావు భోజన ప్రసాద ఏర్పాట్లు చేశారు.దేవస్థానంలో నిత్యం జరుగుతున్న చండీ హెూమ కార్యక్రమంలో కోట శేషగిరి దంపతులు పాల్గొని పూజలు చేశారు.ప్రాంగణంలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గుడిపాటి భాస్కర్,మద్దాళి సుధాకర్, కే.వి.ఎస్.ఆర్.మోహనరావు,రంగా మురళీ కృష్ణ,పువ్వాడ నారాయణ తదితర పాదసేవక బృంద సభ్యులు భక్తులకు సేవలందించారు.

## రైతులందరికీ బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వాలి

మొదటిపేజి తరువాయి

తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా స్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి పాల్గొన్నారు. సమావేశంలో ఏజెండాకు సంబంధించిన అంశాలపై జరిగిన చర్చ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో సీసీఆర్సీ కార్డులు పొందిన కౌలు రైతులకు నిర్దేశించిన మేరకు పంట రుణాలు బ్యాంకర్లు మంజూరు చేసేలా లీడ్ బ్యాంకు మేనేజరు బ్యాంకర్లుతో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కౌలు రైతులకు పంట రుణాల మంజూరు పై ప్రత్యేకంగా బ్యాంకర్లతో డీసీసీ సమావేశం నిర్వహించి సమీక్షించటం జరుగుతుందన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రబీలో మినుము, పెసర వంటి ఆరుతడి పంటలు సాగు చేసేలా ఇప్పటి నుంచే వ్యవసాయశాఖ క్షేత్రస్థాయి ఉద్యోగులు రైతులకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో కృష్ణా వెస్ట్రన్ డెల్టా పరిధిలో సాగు చేసున్న పంటలకు లభ్యత ఉన్న సాగు నీటిని చివరి భూములకు సక్రమంగా అందించేలా ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులు నిరంతర పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో మంజూరు చేసిన డ్రిప్, స్ప్రింకర్లు యూనిట్లు త్వరితగతిన రైతుల పోలాల్లో ఏర్పాటు చేసేలా సంబంధిత ఏజెన్సీలతో ఏపీఎంఐపీ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మరింత ఎక్కువుగా ఎరువులు విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పాడి రైతులను ప్రోత్సహించేందుకు జగనన్న పాలవెల్లువ పథకం ద్వారా పాలిచ్చే గేదేల కొనుగోలుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు అయ్యేలా పశు సంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నాబార్డు అగ్రికల్చర్ మార్కెటింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా ఏర్పాటుకు అవకాశం ఉన్న పరిశ్రమలపై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన కల్పించాలని, దీనిపై సంబంధిత శాఖల అధికారులతో కలసి అవగాహన మేళా ఏర్పాటు చేయాలని నాబార్డు డీడీఎం కు సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఏపీఎంఐపీ ప్రాజెక్టు మేనేజరు వజ్రశ్రీ, జిల్లా ఉద్యానశాఖ అధికారి రవీందర్, ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజరు జి లక్ష్మీ, ఏపీ సీడ్స్ జిల్లా మేనేజరు సుబ్బయ్య, ఆత్మ డీడీ రామాంజనేయులు, పశుసంవర్ధక శాఖ డీడీ కెవీవీ సత్యనారాయణ, ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం రాజకుమారి, నాబార్డు డీడీఎం శరత్, లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, లాం శాస్త్రవేత్త రజని, వ్యవసాయ సలహామండలి సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం పదవిపై ఆశ లేదు...ప్రజల భవిష్యత్తే ముఖ్యం

మొదటిపేజీ తరువాయి

పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. " సీఎం స్థానం పట్ల ఏరోజూ విముఖత చూపలేదు.. సుముఖతతోనే ఉంటా. కానీ, ఈరోజు మన ప్రాధాన్యం సీఎం పదవికంటే ప్రజల భవిష్యత్తు ముఖ్యం. ప్రజల భవిష్యత్తు బాగుండాలన్నదే జనసేన ఆకాంక్ష. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా పనిచేయాలి. ప్రతికూల సమయంలోనే నాయకుడి ప్రతిభ తెలుస్తుంది. తెదేపా-జనసేన ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలి. వచ్చే ఎన్నికల్లో జనసేన జయకేతనం ఎగురవేయాలి. ఆ దిశగానే తెదేపాతో కలిసి వెళ్తున్నాం. రాష్ట్రానికి మనం బలమైన దిశానిర్దేశం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ఒకరి అండదండలు లేకుండా జనాదరణతో ఇంతదూరం వచ్చాం. 150 మంది క్రియాశీల సభ్యులతో పార్టీ ప్రారంభమైంది. ప్రస్తుతం పార్టీలో 6.5లక్షల మందికి పైగా సభ్యులు ఉన్నారు. పార్టీ పరంగా ఏ నిర్ణయమైనా నేను ఒక్కడినే తీసుకునేది కాదు. ప్రజల్లో ఉన్న భావాన్ని పలు నివేదికల ద్వారా తెప్పించుకున్నాం. మన పార్టీకి కళ్లు, చెవులు క్రియాశీల సభ్యులే. క్రియాశీల సభ్యుల అభిప్రాయాలు నివేదిక రూపంలో తీసుకుంటున్నాం. వచ్చే ఎన్నికల్లో చిన్న చిన్న ఇబ్బందులున్నా సరిచేసుకుని ముందుకెళ్దాం" అని పార్టీ శ్రేణులకు సూచించారు.

**ఇంగ్లీష్ మాట్లాడతారని బొత్స మంత్రి అయ్యారు?**

"ఆంగ్ల మాధ్యమంపై మాట్లాడితే ఇంగ్లీష్ మీడియానికి వ్యతిరేకం అంటారు. కాలేజీ స్థాయిలో ఇవ్వాల్సిన టోఫెల్ శిక్షణ 3వ తరగతి వారికి ఎందుకు? కేవలం ఇంగ్లీష్ మాట్లాడటం కోసమే అయితే..ఇంటర్నెట్‌లో చాలా వెబ్‌సైట్లు ఉన్నాయి. బ్రిటిష్ యాసలో ఇంగ్లీష్ మాట్లాడితే గొప్పని ఎవరు చెప్పారు? భారత రత్న అబ్దుల్ కలాం గారి ఇంగ్లీష్ మన యాసలోనే ఉంటుంది. మంత్రి బొత్స ఏం ఇంగ్లీష్ మాట్లాడతారని మంత్రి అయ్యారు. ఇంగ్లీష్ భాష నేర్చుకుంటే అద్భుతాలు జరిగితే అమెరికాలో పేదలే ఉండకూడదు. బ్రిటన్, న్యూయార్క్ వంటి దేశాల్లో ఎవరూ రోడ్ల వెంట తిరిగేవారు కాదు. 44వేల పాఠశాలల్లో కేవలం వెయ్యి స్కూళ్లు మాత్రమే సీబీఎస్ఈకి అర్హత సాధించాయి. ఐబీ సిలబస్ పెట్టడం వెనుక వేరే కుంభకోణం ఉంది. ఒప్పందం జరిగిన తర్వాత ఏదైనా తేడా వస్తే మనం స్విట్జర్లాండ్‌లో కోర్టుకు వెళ్లి దావా వేయాలి. వీటిపై మంత్రి బొత్స సమాధానం చెప్పాలి. 2024లో వైకాపా ప్రభుత్వం దిగిపోయాక విద్యావ్యవస్థలో జరిగిన అవినీతిపై సమీక్షిస్తాం. ఇలాంటి అవకతవకలపై తప్పకుండా విచారణ జరిపిస్తాం. దేశంలో ఐబీ సిలబస్ స్కూళ్లు 1200 మాత్రమే ఉన్నాయి. ఐబీ సిలబస్ వెనక తప్పకుండా స్కాం ఉంది" అని పవన్ కల్యాణ్ అన్నారు.

## నగరంలో వేగంగా అభివృద్ధి పనులు

మొదటిపేజీ తరువాయి

లాలాపేట పాత పోలీస్ స్టేషన్ రోడ్డు నందు సుమారు 20 లక్షల రూపాయలతో సి.సి రోడ్లు , సైడు కాలువల నిర్మాణానికి మేయర్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని 12 వ డివిజన్ నందు సి సి రోడ్లు డ్రైన్లు నిర్మించేందుకు శంకుస్థాపన చేయుట జరిగిందన్నారు. నగరంలో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు కుల మత మరియు పార్టీలకతీతంగా ప్రాధాన్యతా క్రమంలో నిర్వహిస్తున్నామని తెలియచేశారు. గుంటూరు నగరంలో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాలలో రహదారుల విస్తరణ పనులు నిర్వహిస్తున్నామని తెలియచేశారు. గౌరవ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో పేద ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, అంతేకాక నగరాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు గుంటూరు నగరాభివృద్దికి యం.యల్.ఏ లు, యం.యల్.సి లు., స్థానిక ప్రజా ప్రతినిధులను కలుపుకొని వెళ్తామని, వారి అభిప్రాయాల మేరకు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని తెలియచేశారు. అలాగే అభివృద్ధి పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు టెండర్ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయానికి పనులు పూర్తి చేయాలని, అధికారులు కూడా అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని తెలియచేశారు. స్థానిక కార్పొరేటర్ భాజా మోహిద్దీన్ చిష్టి, వై.యస్. ఆర్.సి.పి 20 వ డివిజన్ పార్టీ అధ్యక్షులు భాజా మోహిద్దీన్, నగర పాలక సంస్థ ఇంజనీ రింగ్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, స్థానిక వై.సి.పి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారికి పూజలు

మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు పలువురు ప్రముఖులు, వైయస్సార్ పార్టీ నేతలు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మిర్చి యార్డ్ డైరెక్టర్ బొందలపాటి వెంకటేశ్వరరావు (ఇంద్ర) ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూజ అనంతరం శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రతిమను బహుకరించారు. రూరల్ మండలం జడ్పిటిసి తుమ్మల సుబ్బారావు తో పాటుగా గ్రామ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. రోజు కుంకుమ పూజలు నిర్వహిస్తున్నామని... తీర్థ ప్రసాదాలు భక్తులకు అందిస్తున్నట్లు ఇంద్ర విలేకరులకు తెలిపారు.

## అగ్నిప్రమాదం బాధితులను పరామర్శించిన వైసిపి యువనాయకులు విడదల గోపి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** పట్టణంలో ని ఓల్డ్ బ్యారిస్ నగర్ లో శుక్రవారం తెల్లవారు జామున అగ్నిప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న వై.యస్. ఆర్.సీ.పీ యువనాయకులు విడదల గోపీ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించారు. వెంటనే మంత్రి విడదల రజిని కి సమాచారం చేరవేయగా ,మంత్రి ఆదేశాలతో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి ఫైర్ ఇంజిన్స్,వాటర్ ట్యాన్క్ లు తెప్పించి ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## భర్త కోసం వస్తూ... ప్రాణాలు కోల్పోయిన భార్య...



**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్:** తన భర్త రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడని ఆ ఇల్లాలు తల్లడిల్లింది. విషయం తెలిసిన వెంటనే తాను చేస్తున్న వంట పనులు పక్కనపెట్టి వెంటనే బయలుదేరింది. భర్త కోసం జాతీయ రహదారి దాటుతూ ఉండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. సంఘటనలో ఉప్పు రేఖ (39) అనే మహిళ అక్కడే మృతి చెందినది. పోలీసుల కథనం ప్రకారం... గుంటూరు నల్లచెరువు రెండవ లైనుకు చెందిన రేఖ జాతీయ రహదారి సమీపంలోని క్రేన్ వినాయక స్వామి గుడిలో వంట పనులు చేస్తూ ఉంటుంది. ప్రతిరోజు మాదిరిగా శుక్రవారం సాయంత్రం ఆమె వంట పనిలో నిమగ్నమైనది. అదే సమయంలో భర్త ధనమూర్తి భార్య వద్దకు వస్తూ రోడ్డు దాటుతూ ఉండగా వాహనం ఢీకొంది. విషయం తెలిసిన వెంటనే రేఖ హడావిడిగా రోడ్డు దాటుతూ ఉండగా గుర్తుతెలియని వాహనం ఢీకొంది. సంఘటనలో రేఖ అక్కడే చనిపోయింది. భర్త మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. విషయం తెలిసిన వెంటనే పెట్రోలింగ్ పోలీసులు నల్లపాడు సిఐ బత్తుల శ్రీనివాసరావుకు సమాచారాన్ని అందించారు. సీఐ ఆదేశాల మేరకు పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి విచారణ చేపట్టారు.

## లాలుపురంలో సందడిగా శరన్నవరాత్రులు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు మండలం లాలుపురం గ్రామంలోని పలు ఆలయాల్లో దసరా శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు, సామూహిక కుంకుమ పూజలు కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు శివాలయం, చెరువు కట్ట సమీపంలోని లక్ష్మీ తిరుపతమ్మ ఆలయం, గాంధీ బొమ్మ సెంటర్లోని శ్రీ ప్రసన్నాంజనేయ యూత్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల మహోత్సవాలు వేడుకగా జరుపుతు న్నారు. శుక్రవారం అమ్మవారు మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతి దేవిగా దర్శనమిచ్చారు. విద్యార్థులు పెన్ను పుస్తకంతో చక్కగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. శాంకరీమాత ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో గుత్తి శ్రీనివాసరావు - కృష్ణవేణి దంపతులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం.



**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:** "జగనన్న కు చెబుదాం" కార్యక్రమం శుక్రవారం సత్తెనపల్లి ఆర్.డి.ఓ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓలు, మునిసిపల్ అధికారులు, తహశీల్దార్ లు, రెవెన్యూ, అధికారులు,సచివాలయం సిబ్బంది హాజరయ్యారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజలు కొద్ది మంది వచ్చి తమ సమస్య లు పరిష్కారానికి కృషి అర్జీలు ఇచ్చారు. మున్సిపల్, ఎం.పి.డి.ఓ, తహశీల్దారు అధికారులు, ప్రజల సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. సత్తెనపల్లి నుంచి అధికారులకు 14అర్జీలు వచ్చాయని రెవెన్యూ అధికారులు వెల్లడించారు. ఆర్డిఓ రాజకుమారి, మున్సిపల్ కమిషనర్ షమ్మీ, ఎంపీడీవో జీవి సత్యనారాయణ, తహసిశీల్దార్ సురేష్ నాయక్, గృహ నిర్మాణ సంస్థ ఏఇ సుబ్బారావు, ఆయా శాఖల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మసీదులో ప్రత్యేక ప్రార్థనలు



**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండి, జైలు నుండి తొందరగా విడుదల కావాలని కోరుతూ సత్తెనపల్లి పట్టణంలోని 29వ వార్డులో మసీదులో ముస్లిం మైనార్టీ నాయకులు ప్రార్థన చేశారు. పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జానీ బాబు, సయ్యద్ ఖాసిం (రాంబో బుడ్) ఏరియా హాస్పిటల్ మాజీ డైరెక్టర్, షేక్ ఆదం సాహెబ్ పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు, 23...29 వార్డు అధ్యక్షులు షేక్ సుభాని, షేక్ మహబూబ్ సుభాని, ముప్పాళ్ళ మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ లీలోఫర్, పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్ మీరా హుస్సేన్, పట్టణ మైనార్టీ నాయకులు షేక్ బాబు, సయ్యద్ షేర్ అలీ, సయ్యద్ హుస్సేన్, సయ్యద్ జహీరుల్లా, షేక్ గౌస్, షేక్ బాజీ నూర్ భాషా ఖాసిం సైదులు, ముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలు పాల్గొని ప్రార్ధనలు చేశారు.

## నరసరావుపేటలో"భారత బచావో" మహాసభలు

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** సత్తెనపల్లి ఏఐటియుసి కార్యాలయంలో శుక్రవారం జరిగిన భారత బచావో సభ్యుల సమావేశం జరిగింది. భారతబచావో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు బత్తుల కోటేశ్వరరావు ఈ సమావేశంలో మాట్లాడుతూ...ఈనెల 21వ తేదీ శనివారం "భారత్ బచావో" పల్నాడు జిల్లా మహాసభలు నరసరావుపేట పట్టణం, రామిరెడ్డి పేట లోని కృష్ణవేణి మహిళా డిగ్రీ కాలేజీ ఆవరణలో జరగనున్నాయనీ చెప్పారు. ఈ మహాసభలకు ప్రధాన అతిధులుగా భారత బచావో జాతీయ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, ఆంధ్రప్రదేశ్ కమిటీ చైర్మన్ సి భాస్కర రావులు హాజరుకానున్నారనీ, ప్రధాన వక్తగా జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్. వి బ్రహ్మారెడ్డి ఉపన్యసిస్తారనీ తెలియజేశారు. "భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం భారతదేశాన్ని రక్షించుకుందాం "అనే నినాదంతో బిజెపి, ఆర్ ఎస్ ఎస్ కు వ్యతిరేకంగా కలిసివచ్చే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, కుల మతాలకు అతీతంగా విశాల ఐక్య సంఘటనగా ఏర్పడినదే "భారత బచావో " మహాసభలలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, సామాజిక ఉద్యమకారుడు ఆర్ పురుషోత్తం, భారత్ బచావో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వేము సమత, దళిత మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరబండి ఆంథోనీ పాల్గొన్నారు.

## పేదల చెంతకే వైద్యం కందుల వారి పాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

- ప్రతి పౌరుడి సమగ్ర ఆరోగ్య రక్షణే లక్ష్యం
- రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు.
- ప్రతిపక్షాల విష ప్రచారం నమ్మకండి.
- పూర్వ శాసనసభ్యులు యర్రం

**కందులవారిపాలెం ( సత్తెనపల్లి ):** ప్రతి పౌరుని సమగ్ర ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ప్రజల చెందకె స్పెషలిస్ట్ ( ప్రత్యేక) వైద్యుల సేవలు అందిస్తున్నామని రాష్ట్ర జలవనరు శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం సత్తెనపల్లి మండలంలోని కందులవారిపాలెంలో జరిగిన జగనన్న వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి అనంతర ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చాలామందికి తమ శరీరంలో ఏ ఏ రోగాలు ఉన్నాయో తెలియదని, రక్త పరీక్షలు చేస్తేనే కొన్ని రోగాలు బయటపడతాయని బీపీ , షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు వంశపారంపర్యవ్యాధులు ఈ కోపకు చెందినవన్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా ప్రతి ఇంటికి వైద్య ఆరోగ్య సిబ్బంది వాలంటీర్లు నేరుగా వచ్చి రక్త పరీక్ష నిర్వహించడం ద్వారా వారికి ఏ రకాల జబ్బులు ఉన్నాయో తెలుసుకొని వెంటనే వారికి చికిత్సను ప్రారంభించి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష దోహద పడుతుందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన హయాంలో 108, ఆరోగ్యశ్రీని ప్రవేశ పెడితే ఆయన తనయుడు యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంతకుమించి నాలుగు అడుగులు వేసి వైద్యాన్ని గడప వద్దకే చేర్చారన్నారు. ప్రతి గ్రామములో వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణం, వైద్య సిబ్బంది నియామకం, ఇంటింటికి వైద్యని సేవల కార్యక్రమం ప్రారంభం తో పాటు ఇప్పుడు స్పెషలిస్ట్ వైద్యులనే గడపవద్దకే చేర్చేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అప్రతిహతంగా సాగుతుందన్నారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని రీతిలో



జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్లో సమగ్ర ఆరోగ్య రక్షణ కార్యక్రమం చేపట్టారని వివరించారు. ఈ అవకాశాన్ని వృద్ధులు, వికలాంగులు, పేద వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం నుండి మీకు మేలు జరిగితేనే నాకు ఓటు వేయండి అని ధైర్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెబుతూ ఉంటే ప్రతిపక్షాలు మాత్రం విష ప్రచారం చేస్తున్నాయని.. రాష్ట్రం అధోగతి పాలవుతుందని విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. ఎందుకు అధోగతి పాలయిందో, జరిగిన ఇబ్బందేంటో వాళ్ళు చెప్పలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. అలాంటి దుర్మార్గపు మాటలు నమ్మొద్దని రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఈ ప్రభుత్వంలో మేలు జరుగుతోందని ఆయన వివరించారు. ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం చారిత్రాత్మక మన్నారు. పిహెచ్సి వైద్యులు యుఎస్ఎల్ కవిత ఆధ్వర్యంలో డాక్టర్ లు సాయి తేజ రెడ్డి ,నందగోపాల్, కాశీ విశ్వనాథములు వైద్య సేవలు అందించి 450 మందికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైయస్ఆర్సీపీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, పక్కాల సూరిబాబు ,, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు

# పేదల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కృషి

### గుంటూరు నగర మేయర్ మనోహర్ నాయుడు వెల్లడి

**గుంటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవాత్మకమైన చర్యలు తీసుకుందని గుంటూరు నగరం మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయడు అన్నారు. శుక్రవారం గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని 12 వ డివిజన్ చౌత్ర సెంటర్ వద్ద గల గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ నందు నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును అధికారులతో కలిసి మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రివర్యులు పెద్ద పీట వేస్తున్నారని, ఇంటి వద్దకే సూపర్ స్పెషాలిటి వైద్య సేవలు ప్రతి ఒక్కరికి అందేలా ఆరోగ్య సురక్ష క్యాంప్ లను ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి హెల్త్ సెంటర్ వద్ద సురక్ష క్యాంప్ లు జరుగుతున్నాయని, రాష్ట్ర చరిత్రలో ఎవ్వరూ ఊహించని విధంగా క్యాంప్ ల యందు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు స్పెషలిస్ట్ డాక్టర్ లను అందుబాటులో ఉంచారన్నారు. క్యాంప్ ల్లో వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందిస్తున్నారన్నారని, గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ వైద్య రంగం బలోపేతానికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన కృషి చేస్తుందని తెలియచేశారు. ఏఎన్ఎం, వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి అనారోగ్య బాధితులను గుర్తించి క్యాంప్ గురించి అవగాహన కలిగిస్తున్నారన్నారు. ఇప్పటికే నగరంలో జరుగుతున్న సురక్ష క్యాంప్ ల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, తగిన వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారన్నారు. క్యాంప్ ల్లో ఖరీదైన కంటి పరీక్షలు,



ఈసిజి, థైరాయిడ్ పరీక్షలు పూర్తి ఉచితంగా చేసి మందులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. నగరంలోని గల వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో క్యాంప్ ల యందు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని తెలియచేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఖాజా మొహిద్దీన్ చిష్టి వివధ డివిజన్ల కార్పొరేటర్లు, వై.యస్.ఆర్.సి.పి ముఖ్య నాయకులు, మెడికల్ ఆఫీసర్స్, ఆశా కార్యకర్తలు,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ లపై మైనింగ్ అధికారులు పక్కాగా తనిఖీ చేయాలి

### జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశం



**గుంటూరు, మేజర్ న్యూస్:** జిల్లాలో ఇసుక రీచ్ ల అనుమతులకు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సంబంధిత శాఖలతో మైనింగ్ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి ప్రతిపాదనలు పక్కగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ శంకరన్ హాలులో జరిగిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి రాజకుమారితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి జిల్లాలో నూతనంగా అనుమతుల మంజూరు కోసం ప్రతిపాదించిన ఇసుక రీచ్ ల తనిఖీ వివరాల నివేదికను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో పూర్తి వివరాలు తెలుసుకున్నారు. జిల్లాకు సంబంధించి కమిటీలో ప్రతిపాదించిన ఐదు ఇసుక రీచ్ లకు అనుమతులను సమావేశంలో అమోదించారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ కె స్వాతి, కమిటీ కన్వీనర్ జిల్లా మైనింగ్ శాఖ డిప్యూటీ డైరక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, సభ్యులు డీటీసీ ఎస్ కె కరీమ్, జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డీప్యూటీ డైరక్టర్ వందనం, డీఎస్పీ ఎస్ విజయశేఖర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ ఎం నారాయణ, డీఎల్పీవో ఎస్ శ్రీనివాసరెడ్డి, రివర్ కన్జర్వేటర్ ఏఈ సురేష్ కుమార్ , ఆర్ డబ్ల్యు ఎస్ డీఈ పీఎం రాధిక పాల్గొన్నారు.

## సరస్వతి అలంకరణలో ఉన్న వాసవి అమ్మవారికి కుంకుమ పూజలు



**మాచవరం మేజర్ న్యూస్:** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్యవైశ్య కళ్యాణ మండపంలోని వాసవి అమ్మవారిని మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతి దేవి వాషధారణలో భక్తులకు దర్శనమిచ్చింది ఈ సందర్భంగా దంపత సమేతంగా అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం చిన్నారులు సరస్వతి అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు వస్తావా కమిటీ భక్తులకు ఉచితప్రసాదాలు అందజేశారు రాత్రికి బతుకమ్మలను ఏర్పాటు చేసి తులసి కోటలకు ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించి అనంతరం బతుకమ్మలు చుట్టూ ఆటలాడి పాటల పాడారు.

# జనసేన బలోపేతంపై బొర్రా వ్యూహం

- ఆత్మీయ సదస్సులతో అప్పారావు వేగం
- ఇంటింటికీ పవనన్న ప్రజా బాటలో బొర్రాకు బ్రహ్మరథం
- టిడిపి జనసేన ఉమ్మడి కార్యాచరణకు బొర్రా సంసిద్ధం
- సమీకరణాలు మారితే బొర్రాకు టిక్కెట్ దక్కే అవకాశం
- జనసైన్యానికి బొర్రా రూపంలో కొత్త నాయకత్వం







**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. అధికార వైసిపి నుండి మంత్రి అంబటి రాంబాబు, ప్రతిపక్ష టిడిపి నుండి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ రాజకీయాల్లో గట్టి పట్టున్న నేతలే.. పైగా ఈ ఇద్దరు కాపు సామాజిక వర్గ నేతలు.ఇద్దరికీ దాదాపుగా వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ కన్ఫామ్ అయినట్టేనని ఆయా పార్టీల వర్గాలు భావిస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో నియోజకవర్గ స్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తు,అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ జనసేనకు ప్రజల్లో ఆదరణ పెరిగేలా ప్రయత్నిస్తున్న బొర్రా వెంకట అప్పారావు రాజకీయంగా దూకుడు పెంచారు.మొన్నటి వరకు నియోజకవర్గ జనసేన పార్టీలో ముఖ్యనాయకులు ఎవరైనా ఉన్నారా? అంటే టక్కున జవాబు చెప్పడం కష్టమే అయ్యేది.. ఏ ఒక్కరూ నియోజకవర్గ రాజకీయాలను ప్రభావితం చేయలేకపోయారు.కానీ బొర్రా రాకతో జన సైనికులకు కొత్త ఉత్సాహం వచ్చింది.ధూళిపాళ్ల గ్రామంలో కౌలు రైతు భరోసా యాత్రకు అన్ని ఏర్పాట్లు చేసి పవన్ సమక్షంలో జనసేనలోకి వచ్చిన బొర్రా ఆ యాత్రను విజయవంతం చేసి పవన్ నుండి ప్రశంసలు అందుకున్నారు.

**ఆత్మీయ సదస్సులతో బొర్రా దూకుడు:** ఎస్సి, ఎస్టీల సదస్సు,ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం,బిసిల ఆత్మీయ సమావేశం నిర్వహించి టిడిపి జనసేన పొత్తు ఆవశ్యకతను వివరిస్తూ ఉమ్మడిగా కలసి పని చేయాలని పిలుపునిస్తున్నారు. ఇంటింటికీ పవనన్న ప్రజా బాట కార్యక్రమంలో ప్రజలతో మమేకమై పవన్ కళ్యాణ్ పై జనంలో ఉన్న ఆదరణను ఓట్లుగా మలుచుకోవటంపై దృష్టి సారించారు.గ్రామాల్లో ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తుంది. బొర్రాకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కార్యకర్తలకు ఆపద వచ్చినా,అవసరం వచ్చినా అండగా నిలుస్తున్నారు. ఆర్థికంగా సాయం చేస్తున్నారు. శ్రేణుల్లో ధైర్యం నింపి మరింత ఉత్సాహంగా పని చేసేలా సమాయత్తం చేస్తున్నారు.టిడిపితో పొత్తు ఉన్నా నియోజకవర్గంలో జనసేన బలం పెరిగేలా తీవ్రంగా కృషి చేస్తున్నారు. వివాదాలకు పోకుండా అందరిని తన మంచితనంతో,తన మాట తీరుతో ఆకట్టుకుంటూ,ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతున్నారు.సమాజంలో మార్పు రావాలన్నా,బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలన్నా జనసేన ప్రభుత్వం రావాలని,పవన్ కళ్యాణ్ సీఎం అవ్వాలని ఆయా కార్యక్రమాల్లో శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు.

**"కన్నా"తో కలసి కదం తొక్కుతున్న సైన్యం:** టిడిపి జనసేన పొత్తు ఖాయం కావటంతో ఆ పార్టీ కార్యక్రమాలకు బొర్రా నాయకత్వంలో మద్దతు తెలుపుతున్నారు.టిడిపి ఇంఛార్జి కన్నా లక్ష్మీనారాయణతో కలసి జనసైనికులు కదం తొక్కుతున్నారు.చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టడంపై టిడిపి నాయకులు చేస్తున్న నిరసన దీక్షలకు సంఘీభావం తెలపటం,రైతులకు సాగునీటిని విడుదల చేయాలని జలవనరుల శాఖా కార్యాలయం వద్ద జరిగిన నిరసనలో పాల్గొనటం,జనసేన నిర్వహించిన ఆత్మీయ సమావేశాలకు టిడిపి నేతలను ఆహ్వానించడం లాంటి కార్యక్రమాలతో నియోజకవర్గ స్థాయిలో బొర్రా చర్చల్లో నిలుస్తున్నారు. మొత్తంగా బొర్రా రాకతో నియోజకవర్గ జనసేనకు ఊపొచ్చింది. గతంలో కంటే జనసేనకు బలం పెరిగింది. వచ్చే ఎన్నికల్లో పరిస్థితులు, సమీకరణాలు మారితే, బొర్రా కృషికి అదృష్టం తోడైతే సత్తెనపల్లి అసెంబ్లీ టిక్కెట్ కూడా దక్కవచ్చని బొర్రా అనుచరులు,అభిమానులు చెప్తున్నారు.




## పాహిమాం.. జగన్మాతా

**రెంటచింతల మేజర్ న్యూస్ :** జగమేలే జగన్మాతకు జేజేలు పలుకుతూ భక్తజనం శరన్నవరాత్రులను భక్తిప్రపత్తులతో జరుపుకుంటున్నారు.దేవీ నవరాత్రుల్లో ఆరో రోజైన శుక్రవారం ఆలయాల్లో అమ్మవార్లు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చింది.మండల కేంద్రమైన రెంటచింతలలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవీ మాత చక్కటి సంతాన సౌభాగ్యాన్ని ప్రసాదించే సంతాన లక్ష్మి అలంకారంలో, శివరామకృష్ణ సాయి మందిరంలో దుర్గామాత,పాల్వాయి జంక్షన్ లోని దుర్గగుడిలో దుర్గాదేవి,సత్రశాల ఆలయంలో భ్రమరాంబిక అమ్మవార్లు భక్తులకు జ్ఞానసంపదను అనుగ్రహించే సరస్వతీ దేవి అలంకారాల్లో దర్శనమవ్వగా, ఉదయం ఆయా ఆలయాల్లో మహిళలు, దంపతులతో కుంకుమ పూజలు,చండీ హెూమాది క్రతువులు చేశారు.కన్యకా పరమేశ్వరి ఆలయంలో అర్చకులు శ్రిష్ఠి సత్యనారాయణశర్మ, శ్రీనివాసశర్మ, చౌడేశ్వరి ఆలయంలో , అనిల్ కుమార్ శర్మ ,పూజారి ఓరుగంటి మారుతీ శర్మ ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులకు అభిషేక పూజలు జరిగాయి.అనంతరం పట్టు పీతాంబరాలు, సుగంధ భరిత పుష్పాలు, విశేషాభరణాలతో అమ్మవార్లను అలంకరించి పూజలు నిర్వహించారు.సాయంత్రం, రాత్రి వేళల్లో నిర్వహించే దేవీ ఆరాధనలు,లలితా సహస్రనామ పారాయణ పఠనం, భజనలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు బతుకమ్మ పూజలు , ఆటపాటల్లో మహిళలు విశేషంగా పాల్గొనడంతో ఆయా ఆలయాల్లో శరన్నవరాత్రి ఉత్సవ శోభ వెల్లివిరిస్తోంది.



## శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చన

**విజయపురిసౌత్, మేజర్ న్యూస్:** నాగార్జునసాగర్ విజయపురిసౌత్ గ్రామంలో స్థానిక శ్రీ సంవిద్ మహా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారు సరస్వతి దేవిగా దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు జూనూతల నరసింహమూర్తి ,ప్రశాంత్ శర్మ ఆధ్వర్యంలో విజయదశమి నవరాత్రుల భాగంగా ఈరోజు సరస్వతి అమ్మవారి అవతారంగా ఆలయంలో అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి ప్రతికగా బాల,బాలికలకు సామూహికంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం సామూహిక లలిత సహస్రనామ పారాయణం చేశారు. అలాగే మహిళలచే సామూహికంగా అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు ఈ కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో భక్తులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాద బాధితులను ఆదుకుంటాం: ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్




**చిలకలూరిపేటలీ మేజర్ న్యూస్:** పట్టణములోని రజకకాలనీ ప్రాంతంలోని బ్యారన్ నగర్ లో శుక్రవారం తెల్లవారు జామున షార్ట్ సర్క్యూట్ వలన మూడు షాపులు అగ్ని కి ఆహుతి అయ్యాయి. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి బాధితులైన రాజేంద్ర , దూదు, బెల్లంకొండ సలాం లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు 15 లక్షల రూపాయల ఆస్థి నష్టం జరిగిందని తెలిపారు. అగ్నిమాపక అధికారులతో మాట్లాడుతూ వారికి నష్ట పరిహారం అందేలా చూడాలని ఆదేశించారు. అవసరమైతే పై అధికారులతో మాట్లాడి , ప్రభుత్వం తరపున సహాయం అందేలా ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సయ్యద్ జమీర్ , షేక్ హమద్, బడేసాహెబ్, ,మాజీ కౌన్సిలర్ కరిముల్లా , సలాం పాత కలప వ్యాపారులు ఉన్నారు.

## పత్తిపాటి శంకరావు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి



**చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్:** చిలకలూరిపేట మండల పసుమర్రు వైసిపి నాయకులు పత్తిపాటి నాగభూషణం కుమారుడు శంకర్రావు గురువారం సాయంత్రం గుండెపోటు తో స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ హుటాహుటిన వెళ్లి వారి పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రఘాడ సంతాపం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వారి వెంట 15వ వార్డు కౌన్సిలర్లు జాలాది సుబ్బారావు , 16వ వార్డు కౌన్సిలర్ మస్తాన్ వలి , పార్టీ నాయకులు కుప్పల తిరుపతిరావు, అద్దంకి చెంచురామయ్య గల్,పత్తిపాటి శేషయ్య ,సుదర్శనం యేసు రత్నం, జాలాది శివ , సుభాని , మస్తాన్ వలి (బాబా) , మీరావలి , సాంబయ్య, పున్నారావు ,బషీర్ తదితరులున్నారు

### అగ్ని ప్రమాదం బాధితులకు జనసేన పరామర్శ:



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఓల్డ్ బ్యారన్ నగర్లో శుక్రవారం పాత కలప దుకాణాలలో సంభవించిన అగ్నిప్రమాద బాధితులను జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోటరాజ రమేష్ పరామర్శించారు. తెల్లవారుజామున సంభవించిన ఈ అగ్నిప్రమాదంలో దుకాణాల్లోని కలప, వస్తు సామగ్రి దగ్ధమయ్యాయి. సమాచారం తెలుసుకున్న ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి రాజా రమేష్ ఘటనాస్థలికి చేరుకొని ప్రమాదస్థలిని పరిశీలించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. సుమారుగా 50 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగిందని బాధితులు రాజ రమేష్ కు తెలిపారు. పరామర్శించిన వారిలో జనసేన పార్టీ నాయకులు కరీముల్లా, సూర్య, సాంబ, మస్తాన్ వీర మహిళా ప్రసనలక్ష్మి ఉన్నారు.

### అగ్నిప్రమాద బాధితులకు మాజీమంత్రి ప్రత్తిపాటి పరామర్శ:



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** పట్టణంలోని 9వ వార్డులో శుక్రవారం తెల్లవారు జామున జరిగిన అగ్నిప్రమాద బాధితులను మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. పాత బ్యారన్ నగర్‌లోని 3 పాత కలప దుకాణాల్లో అగ్నిప్రమాదం జరిగింది. ఈ అగ్నిప్రమాదంలో దుకాణాల్లోని కలప, వస్తు సామగ్రి దగ్ధమయ్యాయి. సమాచారం తెలుసుకున్న ప్రత్తిపాటి ఘటనాస్థలికి చేరుకొని ప్రమాదస్థలిని పరిశీలించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఎంత మేరకు నష్టం వాటిల్లిందో దుకాణాల యజమానులు ఆయనకు తెలియజేశారు. బాధితులకు టిడిపి అండగా ఉంటుందని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని ప్రత్తిపాటి ప్రత్యేక పూజలు





**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** అమ్మవారి ఆశీస్సులతో ఆపదలన్నీ తొలగి చంద్రబాబు క్షేమంగా బయటకి రావాలని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మచ్చలేని, తిరుగులేని ఆయన రాజకీయ జీవితంలో అడ్డంకులన్నీ తొలగాలని మూల నక్షత్రం పూజల సందర్భంగా కోరుకున్నట్లు ఆయన తెలిపారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూల నక్షత్రం సందర్భంగా చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని, కేసుల నుంచి విముక్తి కలగాలని ఆకాంక్షిస్తూ చిలకలూరిపేటలోని గంగా పార్వతీ సమేత ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి... కనకదుర్గ అమ్మవారి జన్మనక్షత్రమైన మూలనక్షత్రం రోజున అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని నమ్మకం అని...చంద్రబాబు విడుదల, ఆయన పాలనతోనే ఈ రాష్ట్రానికి ఆ శుభాలన్నీ త్వరలోనే రావాలని దేవికి మొక్కుకున్నట్లు తెలిపారు. చంద్రబాబు ధర్మ పోరాటానికి దైవానుగ్రహం తోడు కావాలని పూజలు చేసినట్లు పేర్కొన్నారు. చంద్రబాబుకు ఆయురారోగ్యాలు సిద్ధించి అతి త్వరలో ప్రజాసేవలో పాల్గొంటారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా మట్టి నా దేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ చౌడేశ్వరి



**రెంటచింతల మేజర్ న్యూస్:** దేశ గౌరవాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉందని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం నా మట్టి- నాదేశం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ గొప్పతనం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగనిరతి నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతి వ్యక్తికి నాదేశం నా మట్టి అనే భావన కలగాలని, ఈవేళ దేశం కోసం అమరులైన వీరులను స్మరించుకుంటూ ప్రధాని మోదీ పిలుపుమేరకు దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృతవాటిక నిర్మాణానికి అమృత కలశంలో మట్టిని పంపుతున్నట్లు తెలిపారు. జన్మనిచ్చిన నేల తల్లిని, స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన నా మట్టి- నా దేశం కార్యక్రమం మహోన్నత మైనదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహాలక్ష్మి, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఆక్రందన దీక్షను విజయవంతం చేయాలి: ఎస్టీయూ




**నాదెండ్ల ,మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రెండు లక్షల మంది ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నటువంటి 800 కోట్లు ఆర్థిక బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రోపాధ్యాయ సంఘం శనివారం చేయ తలపెట్టిన ఆక్రందన దీక్షను ఉపాధ్యాయు లందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె కోటేశ్వర రావు. రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు పట్టణంలో ని లోని ఎస్. టి .యు ప్రాంతీయ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె కోటేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శి పోటు.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసినటువంటి ఆర్థిక బకాయిలు ఆర్జిత సెలవు బకాయిలు, జీవిత బీమా బకాయిలు, భవిష్యనిధి బకాయిలు, కరువు బత్యము బకాయిలు, మరియు 11వ పిఆర్సి బకాయలు దాదాపు 1500 కోట్లకు పైగా ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందన్నారు. ఇవేగాక సిపిఎస్ ఉపాధ్యాయుల మ్యాచింగ్ గ్రాంట్ 500 కోట్లు, సిపిఎస్ ఉపాధ్యాయుల నుంచి సేకరించిన కాంట్రిబ్యూషన్ 500 కోట్లు, ఇంతవరకు ఎన్ఎస్డిఎల్ కంపెనీకి జమ కాలేదని, దసరా పండుగ కానుకగా ఒక విడత కరువు భత్యం చెల్లిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదనిఅన్నారు. 2019 పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన వారంలోపే సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానము పునరుద్ధరణ చేస్తామన్న హామీ నెరవేరకపోగా జిపిఎస్ పేరుతో కొత్త నాటకానికి తెర తీశారని అన్నారు.జీవో నెంబర్ 117 మరియు, 3,4,5 తరగతుల విలీనం తో పాఠశాల విద్యను నిర్వీర్యం చేశారని, చివరికి ప్రతినెల 1వ తేదీ చెల్లించాల్సిన జీతం కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అత్యున్నత నిర్ణాయక మండలి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో ఇచ్చిన హామీలు సైతం అమలు కావడం లేదని, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఎన్ని పర్యాయాలు ప్రాతినిధ్యం చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని, అందుకే ఈనెల 21వ తేదీ రాష్ట్రంలోని 26 జిల్లా కలెక్టరేట్ల ఎదుట ఆక్రందన దీక్షల పేరుతో నిరసన కార్యక్రమాలు చేయడంతో ప్రభుత్వం పై ఉపాధ్యాయ తిరుగుబాటు ప్రారంభమవుతుందని, అన్నారు. కావున రేపు పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం లోగాంది పార్క్ఎదుట జరిగే దీక్షలో చిలకలూరిపేట పట్టణ నాదెండ్ల యడ్లపాడు చిలకలూరిపేట మండలాల్లోని ఉపాధ్యాయులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, ఎస్టీ యూ సీనియర్ నాయకులు చావలి మల్లేశ్వర రావు, మహిళా ఉపాధ్యాయులు యం శారద, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి షేక్ జామీర్ బాషా, జయ ప్రకాష్. సొమ్లా నాయక్, ఫరిసా, మల్లేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు .

# ఫేజ్ - 2 గృహాలు మంజూరు చేయడం మరిచారా ముఖ్యమంత్రి గారు!



**నాదెండ్ల, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలో గల నాదెండ్ల, చిలకలూరిపేట రూరల్ మండల గ్రామాల్లో ప్రభుత్వ గృహాల నిర్మాణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎం రాధాకృష్ణ ఆరోపించారు. యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ గృహాల నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో ఇళ్ళు లేని పేద మధ్య తరగతి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నం లోని రుషికొండ లో వందల కోట్ల రూపాయలతో నివాసం గృహం నిర్మించడంలో చూపిన శ్రద్ధ పేద ప్రజల గృహాలు నిర్మించడంలో లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.చిలకలూరిపేట రూరల్ మండలం లో జగనన్న కాలనీలలో 850 ఇండ్లు వ్యక్తిగత గృహాల కోసం దరఖాస్తు చేసుకున్న 480 ఇండ్లు మొత్తం 1330 ఇండ్లు, నాదెండ్ల మండలం లో జగనన్న కాలనీలలో 2350 వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకున్న 650 మొత్తం 3000 ఇండ్లు నిర్మాణ అనుమతుల కోసం , నిధుల మంజూరు కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తక్షణమే ఫేజ్ 2 గృహాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పేద, మధ్య తరగతి ప్రజల స్వంత ఇంటి కలను నెరవేర్చాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

# నూతన ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన వెంకటరామిరెడ్డి



**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:** మాచర్ల పట్టణం గుంటూరు రోడ్ లో నూతనంగా ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసి శుక్రవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగి పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల వై.యస్.ఆర్.సి.పి యువజన విభాగం జోనల్ ఇంచార్జి & వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఆనందాన్ని ఆహ్లాదాన్ని అందించే ఎగ్జిబిషన్ ను మాచర్ల పట్టణంలో ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, మాజీ చైర్మన్ తురక కిషోర్, వార్డు కౌన్సిలర్లు రామిశెట్టి వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, గట్ల అరుణ కోటిరెడ్డి, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తనయులు పిన్నెల్లి గౌతమ్ రెడ్డి, ఎగ్జిబిషన్ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# శ్రీ సరస్వతీ దేవి అవతారంలో పలు దేవాలయంలో అమ్మవారు



**మాచవరం, మేజర్ న్యూస్ :** దసరా ఉత్సవాలు లోని భాగంగా చెన్నాయపాలెం లో రేణుక అమ్మవారి దేవాలయం లో శరన్నరాత్రుల్లో సప్తమి మూలా నక్షత్రం ఆరో రోజున ఆరాధింపబడే అమ్మ యొక్క మహాకాళీ మహాలక్ష్మీ మహా సరస్వతీ రూపాల్లో మహ సరస్వతీ రూపాన్ని శారద గా భావించి ఆరాధిస్తాం సరస్వతీ దేవియే శారదయై సర్వవిద్యలనూ ఎలా ప్రసాదించి మానవులను ఎలా పవిత్రులను చేస్తుందో అదేవిధంగా అన్నపూర్ణయై అన్నంపెడుతుంది ఈతల్లే చేత భవసాగరాన్ని దాటిస్తుంది సకలబుద్ధులను ప్రకాశింపచేసే దేవతే సరస్వతి అని యుజుర్వేదం కూడా చెప్తోంది సరస్వతిదేవిని పూజించిన వారికి ధన ధాన్యాలనుప్రసాదిస్తుంది ఈతల్లిని వాజేభిర్వాజినీవతి ధేనా మవిత్ర్యవతు అని ఋగ్వేదం అంటోంది దేవి నవరాత్రుల సరస్వతి పూజిస్తాము .మోర్జంపాడు,మాచవరం, దేవాలయం లోని అమ్మవరు సర్స్వతి అమ్మవారు అన్ని బ్రహ్మశ్రీ జానపాటి సీతారామశర్మ భక్తులకు వివరించారు భక్తులు సరస్వతి దేవిని దర్శంచుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు

# రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ జగన్ రెడ్డి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సైకిల్ పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుకునేందుకు ఏకమవుతున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ అరవింద బాబు పేర్కొన్నారు.బాబు కోసం మేము సైతం అంటూ నరసరావుపేట పట్టణంలోని ఎన్జీవో కాలనీ నుండి పార్టీ కార్యాలయం వరకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చిన్న బాబు ఆధ్వర్యంలో యువత ర్యాలీ చేపట్టారు.యువతతోనే రాష్ట్ర అభివృద్ధి సాకారమవుతుందని,అటువంటి యువతను పోలీసులతో నిర్బంధించాలనుకుంటే తీవ్ర పరిణామాలుంటాయని డా.చదలవాడ హెచ్చరించారు.యువత చేపట్టిన ర్యాలీలో పాల్గొని మద్దతు తెలిపారు.అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.పోలీసుల నిర్బంధాన్ని ఛేదించుకుంటూ ర్యాలీ కొనసాగించారు.జగన్ రెడ్డి అరాచకానికి,నియంతృత్వ విధానాలకు పోలీసులు వంత పాడడం దుర్మార్గం అన్నారు.శాంతియుతంగా చేపట్టే ర్యాలీలను అడ్డుకుని పౌర హక్కుల్ని జగన్ రెడ్డి కాలరాసేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ యువతను ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు చంద్రబాబు అహర్నిశలు శ్రమించారన్నారు.దేశ,విదేశాల్లో కాళ్లకు చక్రాలు కట్టుకుని తిరిగి పెట్టుబడులు రప్పించారన్నారు.పరిశ్రమలు ఏర్పాటు చేశారు,యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు.కానీ జగన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో పరిశ్రమల్ని తరిమేసి పెట్టుబడుల్ని దూరం చేసి ఉద్యోగాలు




దూరం చేశారు విమర్శించారు.చివరికి లక్షల వేతనాలు పొందేలా యువతకు శిక్షణ ఇచ్చిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలపైనా నిందలేసి చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డిని తొక్కి పట్టి నార తీయడం తథ్యమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు,డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు,నల్లపాటి రాము,కడియాల లలిత్,కుమ్మేత కోటి రెడ్డి,కుర్రి శివారెడ్డి,శాఖమురి మారుతి తెలుగు యువత, పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దర్గాలో ప్రార్థనలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** అక్రమ కేసులో అరెస్ట్ అయిన టీడీపీ అధినేత చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని కోరుతూ నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబు ఆకాంక్షించారు.నరసరావుపేట మండలం పెద్దతురకపాలెం గ్రామంలోని మాబు సుబాని హజరత్ పీర్ వాలి దర్గాలో టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మీరావాలి,గ్రామ ముస్లిం మైనార్టీ నేతలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.చాదర్ సమర్పించి చంద్రబాబుకు అల్లా అండగా ఉండాలని కోరారు.క్వాష్ పిటిషన్ పై ఈ రోజు సుప్రీం కోర్టులో తీర్పు అనుకూలంగా ఉండేలా చూడమని ప్రార్థన చేశారు.అరాచక శక్తులకు అభివృధి కాముకులకు మధ్య జరిగే పోరులో దైవం బాబుకు తోడుగా నిలుస్తుందన్నారు.జగన్ అనే సైతాన్ ను రాష్ట్రం నుండి తరిమికొట్టి రాష్ట్రాన్ని,ప్రజల్ని కాపాడే బాధ్యత అల్లా తీసుకోవాలని డా.చదలవాడ అరవింద బాబు ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముజావార్ సుభాని,పెద్ద జిలని, చవపాటి మొమ్మసా, ఇమాంసా,గౌసా,దరియవలి, మస్తాన్, సలీం, మీరవాలి, సలాం, కరిముల్లా,జానీ,కొమ్మ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# నారా భువనేశ్వరిని కలసి సంఘీభావం తెలిపిన వినుకొండ జనసేనాని నిశ్శంకరావు శ్రీనివాస్

**వినుకొండ మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసి బెయిల్ రాకుండ అధికార పార్టీ అడ్డుకోవడం దారుణమని వినుకొండ జనసేనాని నిశ్శంకరావు శ్రీనివాస్ అన్నారు.రాజమండ్రి లో నారా భువనేశ్వరిని కలసి సంఘీభావం తెలిపారు. త్వరలో నే బయటకు వస్తారని రానున్న ఎన్నికల్లో జనసేన టిడిపి కూటమి విజయం సాధిస్తుందని ఆమెకు తెలుపారు. రాష్ట్రం అభివృద్ధి చెంది బాగుపడాలంటే ఉమ్మడి గా విజయం సాధించాలని భువనేశ్వరి అన్నారు. జనసేన టిడిపి కలసి అధికార పార్టీ దుర్మర్గాలను ఎండగట్టాలని...జగన్మోహన్ రెడ్డి అరాచకాలను ప్రజలకు తెలిసేలా చెప్పలని శ్రీనివాస్ తో అన్నారు.



## విద్యార్థులకు పుస్తకాలు,పలకలు పంపిణీ



**విజయపురిసౌత్, మేజర్ న్యూస్:** దసరా నవరాత్రులను పురస్కరించుకుని స్థానిక సి టైపు లోని కనకదుర్గ వెంకటేశ్వర ఆలయంలో శుక్రవారం కాంట్రాక్టర్ లక్ష్మయ్య సహకారంతో 100 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు, పలకలు హెచ్ ఎం వెంకట నారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హెచ్ ఎం వెంకట నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు దేవుడు,గురువు లందు భక్తి శ్రద్ధలతో వ్యవహరించాలని కోరారు. అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఊరే మార్క్,చింతమల్ల చెన్నయ్య,గొంతిన రమేష్ పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ ప్రారంభం



**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:** మెప్మా ఆధ్వర్యంలో మాచర్ల పట్టణం కూరగాయల మార్కెట్ దగ్గర అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేసారు. శుక్రవారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, కమిషనర్ ఇవి రమణబాబు ముఖ్య అతిథులుగా పాల్గొని అర్బన్ మార్కెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ చిన్న ఏసోబు కమిషనర్ రమణబాబు మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ ను ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళలు తయారుచేసిన వస్తువులను తక్కువ రేటుకు విక్రయించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఎంఎం యం.సుబ్బారావు, సిఓలు రాజశేఖర్, అంజలి, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ని కలిసిన చల్లగుండ్ల శ్రీనివాస్



**గురజాల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం కొరకు హైదరాబాద్ నుండి విజయవాడ వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ ను గన్నవరం విమానాశ్రయంలో గురజాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ల నాయకులు చల్లగుండ్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలు చర్చించారు.

## కన్యకా పరమేశ్వరి అమ్మవారికి బంగారపు ముక్కుపుడక అందజేత



**మాచవరం మేజర్ న్యూస్:** మాచవరం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానంలో దేవి నవరాత్రి ఉత్స వాల పురస్కరించు కొని అమ్మ వారికి మాచ వరం గ్రామానికి చెందిన మిర్చి వ్యాపారి నరసింహారావు దంపతులు బంగారపు ముక్కుపు డకను ఆలయ నిర్వహకులు చిటిప్రోలు గురవయ్యకు శుక్రవారం అందజేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



**నూజెండ్ల మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గంలోని నూజండ్ల మండలంలోని మూర్తింజాపురం గ్రామంలో దగ్గుబాటి యర్రయ్య తండ్రి గారైన దగ్గుబాటి వెంకటేశ్వర్లు మృతి చెందగా వారి పార్థీవ దేహాన్ని సందర్శించి వారికి ఘన నివాళి అర్పించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తో పాటు నియోజకవర్గ స్థాయి నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీ సరస్వతీదేవి అలంకారం



**గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్:** స్థానిక గంటలమ్మ చెట్టు వీధిలో కొలువుదీరిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం లో శ్రీ దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నవరాత్రులల్లో భాగంగా శుక్రవారం అమ్మవారిని శ్రీసరస్వతీ దేవి అలంకారంలో భక్తులు దర్శించుకున్నారు.ఆలయ అధ్యక్షులు కొత్తూరి వెంకట నరసింహారావు నేతృత్వంలో ఉత్సవాలు వైభభవంగా జరుగుతున్నాయి.పెద్ద సంఖ్యలో భక్తుల విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. సేవించుకు న్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు,నిత్య పూజలు,ప్రత్యేక అభిషేకాలు,చండీ హెూమ కార్యక్రమాలలో భక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదములు అందజేశారు.కమిటీ కార్యదర్శి తెల్లాకుల లక్ష్మీ గురు ప్రసాద్, కోశాధికారి పెనుగొండ వెంకట శ్రీనివాసరావు, దోగిపర్తి సుజాత,చీతిరాల వెంకట పుల్లారావు ,తెడ్ల అయ్యప్ప, తదితర సభ్యులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**బొల్లాపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని వడ్డెంగుంట గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగాబొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామాన్ని, ప్రతి ఇంటిని జల్లెడ పట్టి, ప్రతి ఒక్కరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి వారికి ఉచితంగా వైద్యం, మందులు అందించడంతో పాటు సలహాలు సూచనలు కూడా ఇవ్వడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని అన్నారు. అలాగే అధికారులతో పాటు సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లు ప్రతి ఒక్కరూ జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. మనం ప్రభుత్వం నుండి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సాయం చేసినా కూడా ఆరోగ్యం విషయాల్లో చిన్న కుటుంబాలు మెరుగైన వైద్యం చేయించుకోలేక పోతున్నాయని, అలాంటి వారికి జగనన్న ఆరోగ్య సురక్ష చాలా మంచి కార్యక్రమని తెలిపారు. చాలా మందికి ఏ ఆరోగ్య సమస్యకు ఎవరి వద్దకు వెళ్ళాలో తెలియదు. అలాంటి వారిని గుర్తించి, వారికి అవసరమైన సహాయం ప్రభుత్వం నుంచి అందేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఖచ్చితంగా మనమంతా కలిసికట్టుగా పనిచేసి ప్రజలందరికీ కూడా మరింత ఉపయోగపడేలా ఉంటుందని, జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలందరి ఆరోగ్యానికి రక్షగా ఉండబోతుందని భావిస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్ళాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# విద్యా సంపద ధనం కంటే విలువైనది : పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి

**గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్:** విద్యా సంపద ధనం కంటే విలువైనదని పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు మద్దాళి గిరిధర్ రావు అన్నారు. శరన్నవరాత్రుల్లో ప్రశస్తమైన మూలా నక్షత్రం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే మద్దాళి గంటలమ్మ చెట్టువీధిలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయ గౌరవాధ్యక్షులు సాతులూరి ప్రకాశరావు,అధ్యక్షులు కొత్తూరి వెంకట నరసింహారావు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు.ఎమ్మెల్యే గిరిధర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ పాలకవర్గం ఎమ్మెల్యేను అమ్మవారి శేషవస్త్రంతో ఘనంగా సత్కరించి తీర్ధ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా గిరిధర్ మాట్లాడుతూ జ్ఞాన ప్రదాయిని శ్రీ సరస్వతీ దేవి అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు.ఈ పర్వదినాన అమ్మవారి సన్నిధిలో తమ చిన్నారులకు తల్లిదండ్రులు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి సరస్వతీ అమ్మవారి అనుగ్రహంతో విద్యా సంపద చిన్నారులకు చేకూరాలని వేడుకుంటారాని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ శ్రీనివాసరావు, చీతిరాల



వెంకట పుల్లారావు,తెల్లకుల ప్రసాద్, ఘంటసాల సురేష్, తెడ్ల అయ్యప్ప తదితర పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నారా చంద్రబాబు నాయుడు క్షేమంగా బయటకు రావాలి




**నూజండ్ల మేజర్ న్యూస్:** మండలంలోని నూజెండ్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోనారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎన్టీఆర్ విగ్రహం నుండి శ్రీ రామ యోగయ్య స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేసి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించినారు. నారా చంద్రబాబు నాయుడు క్షేమంగా బయటకు రావాలని నూజెండ్ల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలుచేశారు.చంద్రబాబు ధర్మ పోరాటానికి దైవానుగ్రహం తోడు కావాలనిఅని అన్నారు. ఆ దేవుడి ఆశీస్సులతో ఆపదలన్నీ తొలగి చంద్రబాబు క్షేమంగా బయటకి రావాలని, మచ్చలేని, తిరుగులేని ఆయన రాజకీయ జీవితంలో అడ్డంకులన్నీ తొలగాలని మూల నక్షత్రం పూజల సందర్భంగా నూజెండ్ల గ్రామ టిడిపి నాయకులు తెలిపారు.దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూల నక్షత్రం సందర్భంగా చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని, కేసుల నుంచి విముక్తి కలగాలనిఅన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మండల పార్టీ అధ్యక్షుడు మీసాల మురళీ కృష్ణ యాదవ్ మరియు డియల్ డి ఏ చైర్మన్ లగడపాటి వెంకట్రావు,బచ్చు అంజిరెడ్డి మాట్లాడుతూ జన్మనక్షత్రమైన మూల నక్షత్రం రోజున అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని నమ్మకం అని చంద్రబాబు విడుదల ఆయన పాలనతోనే ఈ రాష్ట్రానికి ఆ శుభాలన్నీ త్వరలోనే రావాలని దేవికి మొక్కుకున్నట్లు తెలిపారు. చంద్రబాబు ధర్మ పోరాటానికి దైవానుగ్రహం తోడు కావాలని పూజలు చేసినట్లు పేర్కొన్నారు. చంద్రబాబుకు ఆయురారోగ్యాలు సిద్ధించి అతి త్వరలో ప్రజాసేవలో పాల్గొంటారని వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ యువతను ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు చంద్రబాబు అహర్నిశలు శ్రమించారన్నారు.దేశ,విదేశాల్లో కాళ్లకు చక్రాలు కట్టుకుని తిరిగి పెట్టుబడులు రప్పించారన్నారు.పరిశ్రమలు ఏర్పాటు చేశారు,యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు.కానీ జగన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో పరిశ్రమల్ని తరిమేసి పెట్టుబడుల్ని దూరం చేసి ఉద్యోగాలు దూరం చేశారు అని విమర్శించారు.చివరికి లక్షల వేతనాలు పొందేలా యువతకు శిక్షణ ఇచ్చిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల పైనా నిందలేసి చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లగడపాటి సూరి,గంగినేని బ్రహ్మయ్య,గంగినేని అంజయ్య, సోమేపల్లి బ్రహ్మయ్య,కుంట కోటిరెడ్డి,నక్క బుల్లేశ్వర్ రెడ్డి, బోట్ల అంజయ్య, గంగినేని బాబు జనసేన నాయకులు, పసుపులేటి రాజిబాబు , మేదరమెట్ల చెంచరావు, జనసేన కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల మనోభావాలతో చెలగాటం ఆడుతున్న జగన్ ప్రభుత్వం

## టిడిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోసిన్

**పెదకాకాని మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో జగన్ ప్రభుత్వం మసీద్ లో జగన్ ఫోటోలు బ్యానారులు కట్టడం, కరపత్రాలు పంచడం మైనారిటీ సోదరులను అవమానపరచడమేనని వారి మనో భావాలతో చెలగాటమాడే హక్కును జగన్ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ మొహ్మద్ మోసిన్ ప్రశ్నించారు. శుక్రవారం మండల కేంద్రమైన పెదకాకానిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోసిన్ మాట్లాడుతూఈనెల 18వ తారీఖున పెదకాకాని మండలంలోని తక్కెళ్ళపాడు, ఉప్పలపాడు, కొప్పురావూరు గ్రామాల్లో గల మసీదుల్లో. కొందరు వైయస్సార్సీపీ నాయకులు వెళ్లి అక్కడ మత పెద్దలకు ఆ మసీదులకు ఏమేమి కావాలని కోరి. ఈ సందర్భంగా మసీదులో జగన్ ఫోటోతో ఉన్న బ్యానర్లు ఏర్పాటు చేయడంతో యావత్ ముస్లిం మైనారిటీ లా మనోభావాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి అన్నారు. ఈ సంవత్సరం హజ్ యాత్రకి యాత్రికులు వెళుతున్న సందర్భంలో వైస్సార్సీపీ నాయకులు, ప్రభుత్వ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి నంబూరు మదర్సలో గల మసీదుకు జగన్మోహన్ రెడ్డి గారి ఫోటోలతో ఉన్న బ్యానర్లు మసీదు మినార్లకు కట్టడం యావత్ ముస్లిం మైనార్టీ ప్రజానీకం కలత చెందేలా చేసింది.ఏదైతే ఈ ప్రభుత్వం వచ్చిన నాటి మొదటి రోజు నుంచి ముస్లిం మైనార్టీల పట్ల ఒక చులకన భావాన్ని మరియు వారిపై ఆర్థికంగా భౌతికంగా దాడులకు గురి చేయటం జరుగుతుందన్నారు.

మండల పార్టీ కార్యాలయ కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపితం చేయటం, పేదింట్లో పుట్టి తన నైపుణ్యంతో ఎంతో బాగా చదువుతున్న మిస్బాని స్కూల్ నుంచి తొలగించి ఆమె ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించడం, నరసరావుపేటలో మసీదు స్థలం కోసం పోరాడుతున్న ఇబ్రహీం అనే వృద్ధుడిని అతి దారుణంగా హత్య చేయడం, అలాగే పెద్దారెడ్డిపాలెంలో ఒక ముస్లిం



వికలాంగుల వృద్ధుడిని అతి దారుణంగా కిరాతంగా హత్య చేయడం ఇటువంటి ఎన్నో సంఘటనలు జరిగిన ఈ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం మైనార్టీలపై ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. అన్నారు ఇటువంటి కార్యక్రమాల్ని ముస్లిం సోదరులు తీవ్రంగా ఖండిస్తున్నారని రానున్న రోజుల్లో ఈ నిరంకుశ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు విలేకరాల సమావేశంలో పెదకాకాని పార్టీ కార్యాలయం కార్యదర్శి షేక్ అజీజ్, మండలం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, షేక్ హుమ్యాన్, షేక్ నన్నే సాహెబ్,షేక్ ముజీప్,జాన్ సైదా పొన్నూరు నియోజకవర్గం పార్టీ ఎస్ సి సెల్ అధికారప్రతినిధి ఆత్మకూరి వెంకటేశ్వర్లు, మండలం పార్టీ కార్యదర్శి నరుకుళ్లపాటి అంకమ్మరావు, కొల్లికొండ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# మునిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష

## ఉచిత వైద్య శిబిరానికి భారీగా తరలివచ్చిన ప్రజలు



**పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్...** పొన్నూరు మండలం మునిపల్లె లో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలు భారీగా పాల్గొన్నారు. నిరుపేదల పాలిట వరంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిలుస్తోంది. పొన్నూరు నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో స్థానిక శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ఆధ్వర్యంలో ప్రజల విశేష స్పందనతో కొనసాగుతున్న ఈ కార్యక్రమం పండుగ వాతావరణం ను తలపిస్తుంది . మునిపల్లె పరిసర గ్రామ ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్యాంపులలో ప్రైవేట్ ఆసుపత్రుల కంటే దీటుగా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. అలానే అత్యంత ఖరీదైన మందులను కూడా ఉచితంగా రోగులకు పంపిణీ చేశారు. దీంతో ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష పథకంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత మూడు వారాలుగా కొనసాగుతున్న ఆరోగ్య శిబిరాలు, సురక్ష క్యాంపుల్లో ప్రజలకు ఉచితంగా పలు రకాల ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారు. అలానే రోగులకు చికిత్స అందిస్తూ మందులను అందజేస్తున్నారు. ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమం నకు శ్రీకారం చుట్టిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యలకు పొన్నూరు నియోజకవర్గ ప్రజలు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూచిపూడి స్వరూపారాణి, ఎంపీటీసీ వేల్పూరి వెంకటేశ్వరమ్మ శంకర్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూరల్ అధ్యక్షులు రుద్రపాటి ఆదిశేషులు, బీసీ నాయకులు దాసరి శివరామ కృష్ణ గారు, గ్రామ వైసీపీ నాయకులు తదితరులతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్న సీఎం

## తాడికొండ ఇంచార్జ్ కత్తెర సురేష్ కుమార్



**తాడికొండ మేజర్ న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ చెప్పారు ఫిరంగిపురం మండలం రేపూడి లో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు పేదలు కష్టపడిన సొమ్ము నష్టపోకూడదని వైద్యులను వారి ప్రాంతానికి పంపించి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నారని తెలియజేశారు 45 రోజులు పాటు కొనసాగే ఈ ఆరోగ్య సురక్షలో పాల్గొని ఆరోగ్యవంతులు కావాలని కోరారు రాష్ట్రవ్యాప్తంగా 10574 క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు ప్రతి సచివాలయంలోని సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఎవరైతే అనారోగ్యంతో ఉన్నారో వారిని గుర్తించి క్యాంపుల వద్దకు తీసుకువచ్చి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నారు అని చెప్పారు అదేవిధంగా రాష్ట్రంలో నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్ది విద్యార్థిని విద్యార్థులకు అన్ని వసతులు కల్పించారని తెలియజేశారు ఇటువంటి ముఖ్యమంత్రి ని తిరిగి గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు అనంతరం ఆయన శిబిరాలను సందర్శించారు ఐసిడిఎస్ వారు తయారు చేసిన ఆహార పదార్థాలను రుచి చూశారు తాను కూడా రక్తపరీక్షలు చేయించుకున్నారు కార్యక్రమం లో జడ్పీటిసి కత్తి రేణమ్మ ఎంపీపీ నర్గీస్ మండల పార్టీ అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి సర్పంచ్ ఆంజనీ దేవి జేమ్స్ ఇన్నయ్య చిట్టా అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంగా జగన్ ఎమ్మెల్యేగా సురేష్ కుమార్ ను గెలిపించుకుందాం

## జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టినా పిలుపు



**తాడికొండ మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని తాడికొండ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా కత్తెర సురేష్ కుమార్ ను గెలిపించుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెర హెనిక్రిస్టినా పిలుపునిచ్చారు మేడికొండూరు మండలం పేరిచర్లలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలందరికీ మేలు చేస్తున్నారని ఆయన ద్వారా లబ్ధి పొందని కుటుంబం అంటూ ఏదీ లేదని చెప్పారు ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న కత్తెర సురేష్ కుమార్ ను తాడికొండ నియోజకవర్గ నుండి గెలిపించుకోవాలని ఆమె కోరారు ఇక జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో కులం మతం ప్రాంతాలను చూడటం లేదని అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నారని తెలియజేశారు లక్షలాది రూపాయల సంక్షేమాన్ని అందిస్తున్నారని చెప్పారు ప్రతి ఒక్కరి హృదయంలో జగన్మోహన్ రెడ్డి నిలిచి ఉన్నారని తెలిపారు వైద్యాన్ని మన ప్రాంతానికి తీసుకువచ్చి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నారని వివరించారు తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ మహిళలకు నూటికి నూరు శాతం మేలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు ఈ దేశంలోనే ఇటువంటి సంక్షేమ అందిస్తున్న వారు ఎవరూ లేరని కొనియాడారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలే కాక అగ్రవర్ణాల్లోని పేదలు కూడా ఆయన చేయూతనిస్తున్నారని చెప్పారు మాట తప్పని మడం తప్పని నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు చంద్రబాబు నాయుడు తన పాలనలో ఎనిమిది లక్షల కోట్లు దోచుకున్నాడని విమర్శించారు అందుకే ఆయన జైలు పాలు అయ్యాడు అని చెప్పారు ఏ ఇంటికి వెళ్లిన జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం కళ్ళకు కట్టినట్టు కనబడుతుందని చెప్పారు ఈ సందర్భంగా కత్తెర దంపతులు వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు మందులు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు



# పేద ముస్లింలకు అంజుమన్ కమిటీ చేయూత

## అంజిమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ మాము

**పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్...** పేద ముస్లింలకు అంజుమన్ కమిటీ బాసటగా నిలుస్తుందని మంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ మహమ్మద్( మాము) అన్నారు. శుక్రవారం పొన్నూరు పట్టణం 29వ వార్డుకు చెందిన షేక్ ఖుతుబుద్దీన్ ( పెయింటర్) అతని కుమార్తె వివాహానికి పొన్నూరు అంజుమన్ -ఏ -ఇస్లామియా వెల్ఫేర్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు షేక్ మహమ్మద్( మాము ) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు పట్టణ అధ్యక్షులు మొహమ్మద్, తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్ ఖాన్ చేతుల మీదుగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ మహమ్మద్( మాము) షేక్ మొహమ్మద్, పఠాన్ ఫిరోజ్ ఖాన్ సెక్రటరీ షేక్ మస్తాన్, అంజుమన్ కమిటీ డైరెక్టర్లు పఠాన్ గఫూర్ ఖాన్, పఠాన్ జామల్,ఫయాజ్, భాష,రబ్బానీ,పీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఏ



**పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** పొన్నూరు పట్టణంలో ఎరువులు, పురుగుమందులు వ్యాపారం నిర్వహిస్తున్న దుకాణాలను స్థానిక మండల వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య, పొన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ రామకోటిశ్వరి కలిసి శుక్రవారం తనిఖీ నిర్వహించారు. అనుమతులు లేని పురుగుమందు లు ఎవరైనా విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఎరువుల తనిఖీలు నిర్వహణలో ఎరువులు అధిక ధరల లకు అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా గురించి రైతులు ఎవరు ఇబ్బంది పడవలసిన పనిలేదని చేసేశారు. రైతు భరోసా కేంద్రాలు,పి ఎ సి ఎస్ సొసైటీ లలో కూడా సరిపోయినంత యూరియాను నిల్వ చేయడం జరిగిందని తెలిపారు.రైతులు దీనిని గమనించి యూరియా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సి ఆర్ డి ఏ అధికారులపై అమరావతి రైతుల ఫిర్యాదు

## చట్టాన్ని ఉల్లంఘిస్తే సహించేది లేదు



**తుళ్లూరు మేజర్ న్యూస్..** చట్ట ప్రకారం అమరావతి రైతులకు రావాల్సిన వార్షిక కౌవులను తక్షణమే చెల్లించాలని అమరావతి రైతులు డిమాండ్ చేశారు మార్చిలో ఇవ్వవలసిన అమరావతి రైతుల కౌవులు పరిహారాన్ని ఇప్పటివరకు ఇవ్వకపోవడంపై అమరావతి వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి కొల్లిమర్ల సాంబశివరావు తుళ్లూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు గత ఆరు నెలలుగా అమరావతి రైతులకు వార్షిక కౌవులు ఇవ్వకపోవడంపై అమరావతి రైతులు ఆగ్రహం వెలిబుచ్చారు దీనిపై శుక్రవారం తుళ్లూరు అమరావతి రైతు శిబిరం నుండి ర్యాలీగా వెళ్లి తుళ్లూరు పోలీస్ స్టేషన్ లో సి ఆర్ డిఏ అధికారులపై అమరావతి రైతులు ఫిర్యాదు చేశారు అమరావతి వార్షిక కౌలు లను విడుదల చేయాలని చట్ట ప్రకారం రైతులకు ఇవ్వవలసిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని తుళ్లూరు పోలీసులకు అందజేశారు ఈ సందర్భంగా అమరావతి రైతులు జేఏసీ నేతలు మాట్లాడుతూ అమరావతి రాజధాని కోసం తాతల తరాలు నాటి భూములను ఒక రూపాయి కూడా తీసుకోకుండా ఇచ్చామన్నారు ఎకరాకు పాతిక సెంట్లు భూమిని మాత్రమే ప్లాట్ల రూపంలో తీసుకొని అమరావతికి రాజధాని లేని రాష్ట్రానికి ఇచ్చామని ఈరోజు కనీసం కౌలు రాక నానా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు సి ఆర్ డి ఏఅధికారులు చట్ట ప్రకారం రైతులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దీనికోసం ఎక్కడి వరకైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని చట్టాన్ని ఉల్లంఘించే అధికారులపై న్యాయస్థానానికి వెళ్లేందుకు వెనకాడ బోమని రాజ్యాంగాన్ని చట్టాన్ని ఉల్లంఘిస్తే మానవ హక్కుల ఉల్లంఘన గా పరికిణించాల్సి వస్తుందని హెచ్చరించారు మానవతా దృక్పథంతో అమరావతి రైతుల ఆవేదనను అర్థం చేసుకోవాలని సి ఆర్ డి ఏ అధికారులను కోరారు ఎంతకాలం వేచి చూడాలని ప్రశ్నించారు రైతుల భూముల్లో పాలన కొనసాగిస్తున్న విషయాన్ని పాలక ప్రభుత్వం గుర్తుంచుకోవాలని అన్నారు అమరావతి అభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యంగా 1400 రోజులు పైగా దీక్షలు చేస్తున్నామని మొండి ప్రభుత్వానికి చీమకుట్టినట్టు అయినా లేదని అన్నారు ఈ సందర్భంగా పాలక ప్రభుత్వాం పై పెద్ద ఎత్తున అమరావతి రైతులు మహిళలు ధ్వజమెత్తారు ఈ కార్యక్రమంలో అమరావతి జేఏసీ నేతలు దనేకుల రామారావు చిలక బసవయ్య కళ్ళం రాజశేఖర్ రెడ్డి ఆకుల ఉమామహేశ్వరరావు అనుమోలు గణేష్ జూజాల చలపతిరావు కాటా అప్పారావు గద్దె బుజ్జి తిరుపతిరావు అంకం సువర్ణ కమల కామినేని గోవిందమ్మ నెలకొదిటి వెంకటేశ్వరరావు ఉప్పలపాటి సాంబశివరావు తదిత రైతు నాయకులు జెఏసి సభ్యులు కమిటీ నేతలు అమరావతి రైతులు మహిళలు పాల్గొన్నారు